క్లుప్తంగా

ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల ప్రచారం

ఎర్రుపాలెం: రాష్ట్ర ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల ప్రచారాన్ని ఆదివారం ఖమ్మం డిస్ట్రిక్ కెమిస్ట్ – డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు మండలకేంద్రంలో జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి హరి గోపాల్, గౌరవ అధ్యక్షులు జనార్ధన్, మధిర, ఎర్రుపాలెం మండల కమిటీల అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, కర్నాటి సుధాకర్‌రెడ్డిలను కలిశారు. ఎన్నికల్లో తమ ప్యానెల్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాసరావు, మురళి, కేతేపల్లి ఫణి కుమార్, గుర్రాల పుల్లారెడ్డి తదితరులు ఉన్నారు.

చిరుమర్రిలో బీసీసెల్ సమావేశం

ముదిగొండ: మండలంలోని చిరుమర్రిలో ఆదివారం పల్లపాటి కృష్ణ అధ్యక్షతన కాంగ్రెస్ బీసీసెల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. బీసీలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, మొక్కా శేఖర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీలు నాగేశ్వరరావు, దేవేంద్రం, వీరబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ మెడిసిన్‌లో భవ్యకు గోల్డ్‌మెడల్



సత్తుపల్లిటౌన్: పట్టణానికి చెందిన ప్రజా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ రమేష్‌చంద్ర కుమార్తె డాక్టర్ ఇనిమెర్ల భవ్య ఎండీ జనరల్ మెడిసిన్‌లో గోల్డ్‌మెడల్ సాధించింది. గ్రేట్ నోయిడాలోని శారద యూనివర్సిటీలో ఎండి జనరల్ మెడిసిన్ పూర్తి చేసింది. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన వైద్యులు, పురప్రముఖులు అభినందనలు తెలిపారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ



తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపమైన సద్దుల బతుకమ్మ వేడుకలు ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో అందంగా పేర్చిన బతుకమ్మల వద్ద మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు. బతుకమ్మ పాటలతో పల్లెలు హోరెత్తాయి. అనంతరం సమీపంలోని చెరువులు, కాలువల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర: లడక బజారులో ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మ



కారేపల్లి: పెద్ద చెరువు వద్ద బతుకమ్మ ఆటలాడుతున్న మహిళలు



ముదిగొండ: బాణాపురంలో..



బతుకమ్మతో మహిళ



కారేపల్లి బీసీ కాలనీలో..



సత్తుపల్లిటౌన్: రామాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పెనుబల్లి : బయ్యన్నగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ప్రజా భీష్టమే.. నా నిర్ణయం

ఏన్కూరు: మండల ప్రజల భీష్టమే.. నా నిర్ణయమని సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక ఠాగూర్ కల్యాణ మండపంలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అందరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నాప్పటికీ తనను తన అభిమానులను పట్టించుకోవడం లేదన్నారు. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బీఫామ్ వచ్చినప్పటికీ తనను తన అభిమానులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో మండలంలోని ప్రజల అభిప్రాయం మేరకు పార్టీ మార్పుగురించి వారం రోజుల్లోగా బీఆర్ఎస్ పెద్దలతో మాట్లాడి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు

సాగునీరు విడుదల చేయాలి

కల్లూరు: మధిర బ్రాంచ్‌కు 800 క్యూసెక్కుల నీరు విడుదల చేయాలి తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షుడు హనుమయ్య, కార్యదర్శి ముదిగుండ అంజయ్య, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం కల్లూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ.. అరకొరగా అందించిన నీటితో మండలంలో 30 వేల ఎకరాల్లో సాగుచేసిన వరిపంట సగం ఎండిపోయిందన్నారు. సాగర్ డ్యామ్‌లో నీరు ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయకపోవడం సరికాదన్నారు. లక్షలో ఖర్చు చేసి పండించిన పంట కళ్లెదుటే ఎండిపోతుంటే రైతులు కంటతడి పెడుతున్నారని తెలిపారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు. ప్రస్తుతం సాగునీరు అందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



సత్తుపల్లిరూరల్: కాంగ్రెస్ గ్యారంటీ కరపత్రాలతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు



ముదిగొండ: కమలాపురంలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు

ముదిగొండ / సత్తుపల్లిటౌన్ / సత్తుపల్లిరూరల్ / తల్లాడ: పేదలకు కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వల్లూరి భద్రారెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, గోళ్ల అప్పారావులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ముదిగొండ మండలంలోని కమలాపురం, అయ్యగారిపల్లి, సత్తుపల్లి పట్టణంలోని అయ్యగారిపేట, సత్తుపల్లిరూరల్‌లోని గంగారం, రామానగరం గ్రామాలతో పాటుగా.. తల్లాడ మండలంలో ఆరు గ్యారంటీ పథకాల కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని, నిరుపేదలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, నాయకులు మట్టా బాబురాంరెడ్డి, ఇలవల వీరారెడ్డి, వాక వెంకటేశ్వరరెడ్డి, అనంతరాములు, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, ఎండీ కమల్‌పాషా, అప్పారావు, జీవన్, ప్రసాద్, సాంబశివరావు, భరత్, కాపా సుధాకర్, నరసింహారెడ్డి, శ్రీనివాసరావు, గోపాల్‌రెడ్డి, రాంబాబు, రాఘవ, వీరభద్రం, వెంకట్‌రెడ్డి, జమాల్, కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షుడు కొత్రపాటి సాల్మన్‌రాజు, శివవేణు, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాజేష్, చెన్నారావు, చెన్నమ్మ, కనకమ్మ, నరసమ్మ, తిరుపతమ్మ, బి.నాగేశ్వరి, కుమారి, లక్ష్మి, సత్యవతి, సుబ్బమ్మ, రాజేశ్వరమ్మ, మంగమ్మ, సరోజిని, విమల, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్ పూజలు



తక్కెళ్లపాడులో శ్రీదుర్గాదేవికి పూజలు నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో శ్రీదుర్గాదేవి అమ్మవారికి జెడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ రామకృష్ణ, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాంబశివరావు, శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు అప్పారావు, విజయభాస్కరరెడ్డి, పురుషోత్తంరాజు, ఎంపీటీసీ రామకోటేశ్వరరావు, కృష్ణారావు, సొసైటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ బాలరాఘవరెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమే..

వేంసూరు: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో గెలిచేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండలంలోని మర్లపాడు ఎస్సీ కాలనీలో బీజేపీ మండలాధ్యక్షుడు రాంబాబు, నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజుల ఆధ్వర్యంలో.. విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాలకృష్ణారెడ్డి, నవీన్, నరేష్, చంద్రమోహన్‌రెడ్డి, కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి, అప్పిరెడ్డి, ప్రసాద్, నాని తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ కరపత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

బీటెక్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



మున్సిపల్ సిబ్బందికి దుస్తులు వితరణ చేస్తున్న తిరుమలరావు

కొణిజర్ల: ఈ నెల 21న విడుదలైన జేఎన్‌టీయూ బీటెక్ పరీక్ష ఫలితాల్లో కొణిజర్ల మండలం తనికెళ్ల సమీపంలో గల విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. కళాశాల విద్యార్థులు పెరుమాళ్ల లక్ష్మీ ప్రియాంక 92.56 శాతం మార్కులు సాధించగా, ముప్పాల అనుసుధ 91.89 శాతం, మర్రి దివ్య 90.89 శాతం, జె.వెంకట మహేంద్ర 90 శాతం, ఆర్.అశ్విని 90 శాతం మార్కులు సాధించి యూనివర్సిటీ ర్యాంకులు సాధించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డాక్టర్ జాన్‌బాబు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నయ్య, ఎకడమిక్ డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు విద్యార్థులను అభినందించారు.

మున్సిపల్ సిబ్బందికి దుస్తులు పంపిణీ

వైరా: వైరా మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు పమ్మి తిరుమలరావు తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి దుస్తులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ చైర్మన్ షేక్ మీరా, కొమ్ము నాగరాజు, మోదుగు మధు, చాట్ల విజయ్, గద్వాల రవి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ..

ఏన్కూరు: మండలంలోని హిమామ్‌నగర్‌లో అనారోగ్యానికి గురైన గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య బాలాజీని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు భూక్య వీరభద్రం ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు డి.నాగేశ్వరరావు, ఏర్పుల రాములు, ఇటికాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.